W W W.EPAPER.MAHADAILY.COM


# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-7-2025





## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి

టేకులపల్లి మండల కేంద్రంలో దివంగత నేత స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం డా, వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా బోడు ఎక్స్ రోడ్డు విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ ఘనంగా సంబరంగా జరుపుతున్నారు.

## పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత



03

జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ, జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.



04

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.



# ఈవోపై దాడి

- శ్రీరాముని భూములపై కబ్జా కోరులు
- కోర్టు తీర్పులకే అడ్డుపడిన ఆక్రమణదారులు
- మంత్రులు ముగ్గురు ఉన్నా స్పందన శూన్యం
- విధిని విస్మరించిన ఆంధ్ర అధికారులు
- భద్రాచలం అభివృద్ధి అడ్డుకుంటున్న రాజకీయ దౌర్భాగ్యం

05

భద్రాచలం, మహా

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం నిండా భక్తిరసం పులుముకుని ఉండేది. కాని ఇప్పుడు, ఆ భక్తిరసపు నేలే విషరసానికి నిదర్శన మవుతోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా రామాలయం భూములపై కొనసాగు తున్న ఆక్రమణలు తారాస్థాయికి చేరాయి. కోర్టు తీర్పులు ఆలయానికి అనుకూలంగా ఉన్నా అధికారుల నిర్వీర్యత, రాజకీయ అశ్రయంతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఆలయ అధికారులపై దాడులు జరుగు తున్నా భద్రత కల్పించని పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మూడు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో రామభూముల కోసం పోరాడేవాళ్లెవరూ లేరని భక్తులు వాపోతున్నారు. ఇది భక్తి కంటే రాజకీయమే ఎక్కువగా బలపడుతున్న సంకేతం. ఈ విభేదాల ముద్రభూములపై మాత్రమే కాక, హిందూ మనోభావాలపై కూడా పడుతోంది.

# రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

## మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం,మహా:** నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జీళ్ళచెరువులో ఉపాధి పనులను పరిశీలించిన అధికారులు

**కూసుమంచి, జులై 8, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో వనమహొత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం కొండాపురం రోడ్డులో ఉపాధి కూలీలు మొక్కలను నాటుతున్నారు. ఈ పనులను మండల అధికారులు ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఈసీ కరుణ, టీఏ నరేష్ పలువురు పరిశీలించారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షణ పంచాయతీ బాధ్యతేనని సూచించారు. ప్రజలు కూడా మొక్కలను నాటి, వాటిని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**చింతకాని,మహా:** మాజీ ముఖ్యమంత్రి, ప్రజాస్వామ్య సంక్షేమ పాలనకు మకుటాయమానంగా నిలిచిన డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం పందిళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగనన్న అభిమానులు దేవరపల్లి రవికుమార్ రెడ్డి, ఇనుకాళ్ల అనంతరెడ్డి సమన్వయంతో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచుతూ జయంతిని పండుగలా జరిపారు. గ్రామస్థులంతా వైఎస్ఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆదర్శాలను తలచుకుంటూ ఉత్సాహంగా పాల్గొనడం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పట్టు పత్రాల పంపిణీ

**బోనకల్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మధిర నియోజకవర్గంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. జూలై 6న మధిరలో జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు అర్హులైన వారికి పట్టు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బోనకల్ మండలంలోని గోవిందపురం (ఎల్) గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించగా, గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. పట్టాలను గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఉమ్మినేని బాబు, మండల నాయకుడు కళ్యాణపు నాగేశ్వరరావు చేతుల మీదగా లబ్ధిదారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మినేని బాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వాలు చేయలేని పనిని మన ప్రభుత్వం చేస్తోంది. భట్టి విక్రమార్క గారు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల పట్టాలు అందించడంతో మా గ్రామానికి గర్వకారణంగా ఉంది," అన్నారు. మండల నాయకుడు కళ్యాణపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, "గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసింది. ఇప్పుడు ప్రజాప్రభుత్వం రెండు ఏళ్లలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు కేటాయించింది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉమ్మినేని బాబు, వైస్ అధ్యక్షులు వాయెసి పుల్లయ్య, బాలకృష్ణ, తమ్మరపు బ్రమ్మం, ఉమ్మినేని రమేష్, ఆదూరి మనోజ్, కొమ్ము సురేష్, దాసరి అభిషేక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా పనుల్లో బీఎల్ఓల పాత్ర కీలకం




**మధిర, మహా:** మధిర మండలంలో ఓటర్ల జాబితా సవరణ పనుల కోసం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం మంగళవారం మధిరలోని టి.వి.ఎం పాఠశాలలో తహసీల్దార్ శ్రీ రాంబాబు నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తమ పరిధిలో ఉండే పద్దెనిమిది సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. ఓటరు నమోదు, పేరు తొలగింపు, వివరాలు మార్చే అంశాలపై ఉపయోగించే ఫారాలు ఆరు, ఆరు-ఎ, ఏడు, ఎనిమిది గురించి బీఎల్ఓలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలతో చక్కటి సమన్వయం కలిగి విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు.

## చదువు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**పెనుబల్లి, మహా:** విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని, ఉద్యోగాన్ని కల్పిస్తాయి




**వైరా, మహా:** చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు ఆటలాడటం ద్వారా ఎంతో ఆరోగ్యంగాను, ఉల్లాసంగా, ఉత్సాహంగా మానసిక ఆనందం పొందటంతో చదువులోనూ రాణిస్తారని జీవితంలో స్థిరపడతారని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి దేశానికి మంచి పేరు తెస్తారని లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా గవర్నర్ అయిన మదన్మోహన్ రేపాల పుట్టినరోజును పురస్కరించుకొని వారి దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వటం చాలా అభినందనీయమని, ప్రభుత్వాలు కూడా ఆటలకు ఎంతో విలువనిస్తున్నాయని వాటిని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తారని వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తేజాన్ని శారీరిక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు జిల్లా అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు గాట్ మెంబర్ కొల్లా రాంబాబు, సహాయ కోశాధికారి కట్ల సురేష్, గజ్జల కృష్ణమూర్తి పూర్ణకంటి దాసు తదితరులు పాల్గొని మదన్మోహన్ రేపాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మహా):** ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## సిఐటియు నుండి వీరన్న తొలగింపు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మహా):** సిఐటియు కొత్తగూడెం పట్టణ కన్వీనర్ గా, జిల్లా సహాయ కార్యదర్శిగా ఉన్న డి.వీరన్న సిఐటియు క్రమశిక్షణకి భిన్నంగా వ్యవహరిస్తు, యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున సిఐటియు నుండి తొలగిస్తున్నామని, ఇక నుండి సిఐటియుకి వీరన్నకి ఎటువంటి సంబంధం లేదని సిఐటియు జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బ్రహ్మాచారి,ఎజె రమేష్ ఒక ప్రకటనలో తెలియజేసారు. కొత్తగూడెం పట్టణంలో సిఐటియు కన్వీనర్ బాధ్యతల్లో ఉంటూ, కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ తీవ్రమైన తప్పిదానికి పాల్పడ్డాడని, వీటిపై వివరణ ఇమ్మని నోటీస్ ఇచ్చినా, వివరణ ఇవ్వలేదని ఎజె రమేష్,కె.బ్రహ్మాచారి లు తెలిపారు. కార్మిక నాయకుడిగా తగిన గుర్తింపు రావడం తో బాధ్యతలు కూడా ఇచ్చామని, ఈ అవకాశాన్ని తన సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ వీరన్న వ్యవహరించడం సిఐటియు క్రమశిక్షణ కి భిన్నమైందని అన్నారు. సిఐటియు క్రమ శిక్షణ కి భిన్నంగా వ్యవహరిస్తున్నందున సిఐటియు నుండి తొలగిస్తున్నామని, ఇక నుండి సిఐటియు కి వీరన్న కి సంబంధం లేదని కె.బ్రహ్మాచారి ఎజె రమేష్ లు తెలియజేసారు.

## ఖమ్మం మార్కెట్లో పిడిపిఎస్ అమలుకు యత్నాలు

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మంగళవారం పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛాంబర్ ప్రతినిధులు ప్రైస్ డిఫిడెన్సీ పేమెంట్ స్కీం గురించి వివరించారు. ఈ పథకాన్ని ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్, వరంగల్ వ్యవసాయ మార్కెట్లలో అమలు చేస్తున్నట్టు తెలిపారు. రైతులు తమ పంటలను కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధరకు అమ్మినప్పుడు, వారి ఖాతాలో నష్టాన్ని భర్తీ చేసే విధంగా ఈ పథకం పని చేస్తుందన్నారు.

# పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలి**

**జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశం.. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ ఆవిష్కరణ**




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మహా):** జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ, జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా? అని విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి? జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, సి డబ్ల్యు సి సభ్యులు సుమిత్రా దేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ



**జూలూరుపాడు, జూలై 8 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం మరియు వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారితో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మెండు రాజమల్లుకు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మహా):** కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లును మాల మహానాడు నాయకులు మరియు స్థానిక న్యాయవాదులు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ జనరల్ ఎస్.మధుసూదన్ రావు (చిన్ని), మరియు స్థానిక న్యాయవాదులు ఎంఎ రజాక్, ఎర్రా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మెండు రాజమల్లును శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి,శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాజమల్లు 1998 మార్చిలో న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో నమోదయి న్యాయవాదిగా విశేష సేవలు అందించారని, న్యాయవాద వృత్తిని చేపట్టిన తర్వాత కొత్తగూడెంలో సీనియర్ న్యాయవాది దివంగత సానికొమ్ము కాశిరెడ్డి వద్ద జూనియర్ గా చేరి పలు కేసులలో తన ప్రతిభను చాటుకున్నారని, సానికొమ్ము కాశి రెడ్డి కేటీపీఎస్ స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ గా ఉండగా కే టీ పీ ఎస్ కు సంబంధించిన పలు కీలక కేసులు వాదించారని, ప్రియాంక అల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో ప్రియాంక అల మరియు అప్పటి ఎస్. పి. డాక్టర్ వినీత్ మరియు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షురాలు సృజన,మాలమహానాడు నాయకులు కృష్ణ, బీసీ సంఘం జిల్లా నాయకులు సిహెచ్.జాన్సన్ సుధాకర్, జే. శ్రీనివాస్ మరియు. న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ ,ఎన్. శోభారాణి , మరియు మిత్రులు పాషా బాయ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**చింతకాని,జూలై 8 (మహ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం జగన్నాధపురం మెయిన్ సెంటర్ నందు ఉన్నా వైస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ప్రధాత, రైతు బంధావుడు ప్రతి పేదవాడి సొంతిల్లు కలను నెరవేర్చినది వైస్సార్,~ ండు రూపాయలకే కిల్లో బియ్యం తో పేదవాడి కడుపు నింపిన గొప్ప మనిషి, చిన్నారుల ఉచితంగా గుండె ఆపరేషన్ చేపించిన చిన్నారుల గుండె చప్పుడు 108 అంబులెన్సు తో ఎందరో ప్రాణాలు నిలిపిన గొప్ప మనిషి, దేశ చరిత్రలో ఏక కాలంలో రైతు ఋణలను మాఫీ చేసి రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత నాడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులతో సహపంక్తి

**సత్తుపల్లి, జూలై 8: మహా:** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వై.ఎస్.ఆర్ అభిమాని కమల్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ పాల్గొని పారిస్య కార్మికులతో కాసేపు ముచ్చటించారు. వారి బాగోగులు ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేకువ జామునే లేచి సత్తుపల్లి పట్టణ ప్రాంతాలను శుభ్రపరచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న శ్రమను ఎమ్మెల్యే ప్రశంసించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి సహబంతిలో ఎమ్మెల్యే దంపతులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజల రాణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చలగళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



# విద్యా ప్రాధాన్యతను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఖమ్మం సిటీ, మహా:** సామాజిక,ఆర్థిక, అసమానతలు కలిగిన నేటి సమాజంలో విద్యా ప్రాధాన్యతను గుర్తించకుండా విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టి పేరుకే విద్యా కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఖమ్మం పట్టణం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పి డి యస్ యూ ఖమ్మం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు బిగిపిడికిలి జెండాను లక్ష్మణ్ ఆవిష్కరించారు. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప తీర్మానాన్ని వెంకటేశ్ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరై వారు పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురైందని తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డిని గెలిపిస్తే నేడు కేసీఆర్ బాటలోని రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నాడని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ను గెలిపిస్తే ప్రజాపాలన వస్తుందంటూ ఊదరగొట్టి విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రణాళికలో రాసుకున్న కాంగ్రెస్ నేడు నిస్సిగ్గుగా ఏడు శాతానికి మించి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ ప్రసంగించారు. అనంతరం పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి శశి,జిల్లా నాయకులు కార్తీక్, యశ్వంత్, సందీప్, సాధిక్, సురేష్, పుదీల పృథ్వి, నాసిర్, అశోక్ ,శ్రీను, పేర్ల వెంకటేష్, ప్రసాద్, పాషా, ప్రాణవ్, ,స్టాలిన్, నరేందర్, అనూష, అఖిల తదితరులు పాల్గొన్నారు.



# మునగ తోటలను పరిశీలించిన కలెక్టర్ జితేష్

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం రాంపురం గ్రామపంచాయతీ మునగ తోట సాగు చేస్తున్న రైతు గాంధీ మునగ తోటను సందర్శించి పంటసాగు ను చూసి సంతృప్తి వ్యక్తం పలు సూచనలు చేశారు మండలం ఆసక్తిగల ప్రతి రైతు ప్రస్తుతం పత్తి పంట సాగు చేస్తున్న రైతు లు అందరూ మునగ తోటల పెంపకంపై మొగ్గు చూపాలని ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని రైతులకు తెలిపినారు మునగ తోటల వలన రైతులకు ఆకుల ద్వారా కాయల ద్వారా ఎండిన విత్తనాల ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలియజేశారు రైతులు బయో చారుకోల్ తయారు చేసుకోవాలని మీ చేనులు అందుబాటులో ఉన్న కర్రలను పొలం చివరలో ఒక గొయ్యిలాగా తీసి దానిలో వేసి కాల్చి వచ్చిన బొగ్గులను ఆవు మూత్రం కలిపి దానిని ఎరువుగా ఉపయోగించుకొని రసాయనకి ఎరువులు వినియోగం తగ్గించాలని రైతులను కోరినారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో నీరు నిల్వ ఉన్నచోట ఇంకుడు గుంట నిర్మాణాలను వెంటనే చేపట్టి వర్షాకాలంలో వ్యాధులు రాకుండా నీరు నిలవకుండా చూడాలని గ్రామస్తులను పంచాయతీ సిబ్బందిని ఆదేశించినారు.రైతులు కూరగాయల సాగువలన అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి మల్లేశ్వరి, తాహసిల్దార్ వీరభద్రం,ఎంపీ ఓ గణేష్ గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమా అధికారి కాళంగి శ్రీనివాస్, ఇందిరా క్రాంతి గణపవరం రవికుమార్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మొగిలి తిరుపతయ్య, కార్యదర్శ రాజశేఖర్ సీసీలు శ్రీలత, సునీల్ సాంకేతక సహాయకుడు సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు సాగర్ వ్యవసాయ విస్తరణ అధికారి భాగ్యశ్రీ రైతులు హరిజన, గాంధీ, బాలు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# అయ్యో రామచంద్రా..!



**భద్రాచలం, మహా:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం నిండా భక్తిరసం పులుముకుని ఉండేది. కాని ఇప్పుడు, ఆ భక్తిరసపు నేలే విషరసానికి నిదర్శనమవుతోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా రామాలయం భూములపై కొనసాగుతున్న ఆక్రమణలు తారాస్థాయికి చేరాయి. కోర్టు తీర్పులు ఆలయానికి అనుకూలంగా ఉన్నా అధికారుల నిర్వీర్యత, రాజకీయ అశ్రయంతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఆలయ అధికారులపై దాడులు జరుగుతున్నా భద్రత కల్పించని పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మూడు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో రామభూముల కోసం పోరాడేవాళ్లెవరూ లేరని భక్తులు వాపోతున్నారు. ఇది భక్తి కంటే రాజకీయమే ఎక్కువగా బలపడుతున్న సంకేతం. ఈ విభేదాల ముద్రభూములపై మాత్రమే కాక, హిందూ మనోభావాలపై కూడా పడుతోంది.

## రెచ్చిపోయిన ఆక్రమణదారులు

భద్రాచలం శ్రీరామాలయానికి చెందిన పురుషోత్తమ పట్నంలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న రామాలయం ఈఓ భవాని రామకృష్ణ, కొంతమంది సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. నిర్మాణాన్ని ఆపే ప్రయత్నంలో ఆక్రమణదారులు వారిపై రెచ్చిపోయారు. “ఇక్కడ మళ్లీ అడుగుపెడితే ప్రాణాలతో ఆటలాడతాం” అంటూ, ఆంధ్ర పోలీసులు, రెవిన్యూ అధికారులు చూస్తుండగానే తీవ్రంగా దౌర్జన్యం చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని వీడియో రూపంలో ఆలయ అధికారులు విడుదల చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ఆలయ మర్యాదలపై ఘాతుకం

మంగళవారం ఈఓ రమాదేవి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయేందుకు మళ్లీ సంఘటనా స్థలానికి వెళ్లగా, తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆక్రమణదారులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఆమె స్పృహ తప్పిన స్థితిలో భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దేవస్థానం అధికారి పై దాడి జరగడం కేవలం వ్యక్తిగత ఘటన కాదు. ఇది భద్రాచలంలోని భక్తుల ఆత్మాభిమానంపై జరిగిన దాడిగా పరిగణించాలి.

## మూడు కోర్టుల తీర్పులు

ఎండోమెంట్ ట్రిబ్యునల్, సెటిల్మెంట్ కోర్టు, హైకోర్టులలో ఆలయానికి అనుకూలంగా 250కి పైగా తీర్పులు వెలువడ్డా, అమలులో నిష్క్రియత తీవ్రమైన ప్రశ్నలకు దారి తీస్తోంది. అగ్రభాగంగా... ఆ భూములపై ఆలయం పేరుతో ఖచ్చితమైన పాసుపుస్తకాలు ఉండగా, ఇప్పటికీ ఆ భూములపై రామాలయం అధికారులకు నియంత్రణ లేకపోవడం న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోంది.

## భద్రత లేకపోతే ఎలా పరిరక్షించాలి?

ఆలయ అధికారులు స్థానికులకు భూములు ఆలయ స్వంతమని చెబితే.. ఆక్రమణదారులు దాడికి దిగుతున్నారు. దాడులు జరుగుతున్నా ఆంధ్ర పోలీస్, రెవిన్యూ అధికారులు మౌనం పాటిస్తున్న తీరు ‘సామాజిక బాధ్యత’ అన్న విలువలను అడుగంటేలా చేస్తోంది. తెలంగాణా ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఆలయ భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి ఎలా సాధ్యం?

రామాలయాన్ని మరో తిరుమలంగా తీర్చిదిద్దాలని టిఆర్ఎస్ హయాంలో ప్రకటించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణిని పాటిస్తున్నా.. భూములు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. శ్రీ గోకులం నిర్మాణం నిలిచిపోయింది. లక్షల మంది భక్తులకు వసతులు కల్పించాలంటే పురుషోత్తమపట్నం భూముల్లో కాటేజ్ లు, వేదపాఠశాలలు, ఉద్యానవనాలు అవసరం. అందుకోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి భూములను స్వాధీనం చేసుకోవాలని భక్తుల గళం గొప్పగా వినిపిస్తోంది.

## ఆగ్రహంతో ప్రజలు

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ఇప్పటివరకు ఈ సమస్యను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావించకపోవడం తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది. భద్రాచలం అభివృద్ధికి, భక్తుల అవసరాల కోసం, భూములు అత్యంత కీలకమైన సందర్భంలో ప్రభుత్వ మౌనం... ప్రజలలో నమ్మకాన్ని కోల్పిస్తోంది.

## భద్రాచలం ఘనతకు భంగం తలపెట్టే చర్యలు

**దక్షిణ అయోధ్యగా భావించే భద్రాచలం పునాదులే భూముల రూపంలో దెబ్బతింటే, భక్తి, సాంప్రదాయం, సంస్కృతి అన్నీ కలసిన ఆలయ మహిమకే మరణ ఘంటికలు మోగినట్లే. భద్రాచలం రామాలయం అభివృద్ధి అనేది కేవలం నిర్మాణాల మోత కాదు, అది సమగ్ర విశ్వాసానికి నిలువెత్తిన నిదర్శనం. ఆ విశ్వాసానికి భూమి రూపంలో వ్యాధి మచ్చలు వేయడం తగదు. ఈ సంఘటన లైటుగా తీసుకునే అంశం కాదు. ఇది భద్రాచలం సమగ్రతకు, భక్తుల మనోభావాలకు, సాంప్రదాయ ప్రాధాన్యతకు ఎదురుదెబ్బ. తెలంగాణ ప్రభుత్వం వెంటనే రాష్ట్రాధికారి స్థాయిలో ప్రత్యేక కమిటీ నియమించి, ఆంధ్రప్రదేశ్ అధికారులతో చర్చించి, భూముల స్వాధీనం, భద్రత కల్పన వంటి అంశాలను స్పష్టంగా అమలు పరచాలి. కాకపోతే రేపటి భద్రాచలానికి భక్తులు తలవంచే సందర్భాలు మరెన్నో ఎదురవుతాయన్నది ఖాయం.**



# వెనక్కి తగ్గని ప్లాంటేషన్ బాధితులు

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారరావుఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు నుండి బాధితులు వెనుకకు తగ్గటం లేదు. వారు ప్లాంటేషన్ పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు. ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవటంతో బాధితులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని ఎఫ్‌డీవో బాధితులు ఆధారాలు చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఎఫ్‌డీవో వివరించారు. దీంతో ఎఫ్‌డీవో ఐదు గడువు కోరగా తాము రెండు రోజులు ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పనులు చేయమని ఎఫ్‌డీవో తెలిపారు. పోడును సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు ప్లాంటేషన్ పోడు ను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, పండగ కొండయ్య, ఐనాల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ, నాయకులు కరపటి లక్ష్మయ్య, ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ వజ్జా రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు. తమకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు వివరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ పోడుదారులపై పాత టీఆర్ఎస్ వలె నిర్బాంధాలు విధిస్తుందని విమర్శించారు. పేదల్కైన పోడుదారులకు 5 ఎకరాలకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్టు హామీ ఇచ్చినట్లుగా పోడుదారులకు ప్రత్యామ్నాయ భూమి చూపాలన్నారు. ప్లాంటేషన్ పోడుదారుల డిమాండ్ న్యాయమైందని వారికి పోడు దక్కేవరు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోడురైతులు రమేష్, అరుణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డ్రమ్ సీడర్ పద్ధతిలో రైతులు సాగు చేయాలి

**నేలకొండపల్లి, జులై 8 మహా :** డ్రమ్ సీడర్ పద్ధతి లో వరి సాగు చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం లో వరి వెదజల్లే పద్ధతి మరియు, డ్రమ్ సీడర్ పద్ధతిని మంగళవారం పరిశీలించారు. అనంతరం పలు దుకాణాలను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులు నూతన పద్దతలను అవలంభించాలని సూచించారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువగా దిగుబడులు సాధించే పద్దతులను సాగు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా నానో డీఏపీ తో అనేక ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. భూసార్వం ను కాపాడటంతో పాటు, రైతులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రైతులు దుకాణాల వద్ద కొనుగోలు చేసే సమయంలో ప్రతీ దానికి రశీదు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచలన మేరకు మందులను పిచికారి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు శిరీష, ద్రాతి, అవినాష్, అరవింద్ వివిధ గ్రామాల కు చెందిన రైతులు పాల్గొన్నారు.





## రాజశేఖర్ రెడ్డి సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, జులై 8 మహా:** దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం లో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహాం కు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆరోగ్య శ్రీ ద్వారా అనేక పేదల ప్రాణాలను కాపాడారని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రియింబర్స్మెంట్ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, బెల్లం శ్రీనివాసరావు. చావా కృష్ణమూర్తి, లక్ష్మణ్, చంటి, కృష్ణమూర్తి, చావా కోటయ్య, కోటేశ్వరరావు, హనుమంతరావు, ప్రభాకర్రావు, టీడీపీ నాయకులు భాగం మురళీ, తెలంగాణ ఉద్యమ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో దివంగత నేత స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం డా, వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బోడు ఎక్స్ రోడ్డు విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ ఘనంగా సంబరంగా జరుపుతున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు దేవానాయక్, నాయకులు రెడ్యానాయక్, పోశాలు, మధురెడ్డీ, వీరభద్రం, సంజయ్,లక్ష్మయ్య,భూక్యా సర్దార్, బానోత్ రవి, గాంధీ, సేవ్యా,శేఖర్, సునీల్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకే నా జీవితం అంకితం

**దమ్మపేట ,జూలై 8 మహా :** నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ,ప్రజా జీవితానికే నా రాజకీయ జీవితాన్ని అంకితం చేస్తానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక గండుగులపల్లి తన నివాసంలో జన్నదిన వేడుకలు అభిమానులు ,కార్యకర్తల మధ్యన ఘనంగా జరిపారు. ముందుగా స్థానికంగా ఉన్న దేవాలయం లో ప్రత్యేక పూజలు గావించారు. కార్యకర్తల సంతోష సంభరాల నడుమ పుట్టినరోజు కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన అభిమానులతో మాట్లాడుతూ రాజకీయ జీవితంలో తన ఆశయం నెరవేరి నేటికి రెండు సంవత్సరాలు కావొస్తుందన్నారు. ఎంఎల్ఏ గా ఒక్కసారైనా ప్రజా సభలో తమ గళాన్ని వినిపించాలనే కోరిక కొంత మేరకు నెరవేరిందని చెబుతునే ,మరొక ప్రక్కన తన జీవితం ప్రజలకే అంకితం అంటూ పేర్కొన్నారు. దీనిని బట్టి ఆలోచించాల్సిన విషయం ఏమంటే రాజకీయ బాటలో తాను ఇంకా దాట వలసిన మైలు రాళ్ళు ఎన్నో ఉన్నాయని చెప్పకనే చెప్పినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు, అభిమానులు ప్రతి గ్రామంలో జన్మదిన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటారు. చిన్న చిన్న అంగన్ వాడీ పాఠశాల లో విద్యార్థుల కు ప్లేట్ లు పంపిణీ చేశారు. కొన్ని చోట్ల మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు జూపల్ల ఉపేంద్ర బాబు ,వట్టి వెంకటరావు , చిన్నశెట్టి యుగంధర్ ,ఏసుమణి ,కాసగాని ప్రసాద్ ,యర్రా వసంతరావు ,గంగాధర రావు ,యరగొర్ల రాధాకృష్ణ ,చామర్తి గోపిశాస్రి ,పగడాల రాంబాబు ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శీతల పండుగ వేడుకలు

**నేలకొండపల్లి, జులై 8 మహా:** మండలం లోని మంగాపురం చిన్నతండా లో మంగళవారం శీతల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అంతా కుటుంబ సభ్యులు, బంధువుల తో సందడి నెలకొంది. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఆటా, పాటలతో బోనాలు ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. ఆరాధ్య దైవం వద్ద మొక్కులు తీర్చుకున్నారు.. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు...శీతల పండుగ ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, రాము, వసంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**టేకులపల్లి - మహా :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమం ప్రతి మహిళ వినియోగించుకుని తద్వారా ప్రతి మహిళా లక్షాధికారి కావాలని గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలలో పేదరికం తగ్గి దేశాభివృద్ధిలో రాష్ట్ర అభివృద్ధిలో మహిళలు ముందు ఉండాలని టేకులపల్లి ఎంపీడీవో బి మల్లీశ్వరి అన్నారు మహిళా శక్తి విజయోత్సవాలు 2025 లో జరిగిన టేకులపల్లి మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు ఆమె మాట్లాడుతూ...ఏ కార్యక్రమం చేయాలన్న మహిళలు ప్రధానమని మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదు అని అన్నారు ఇందిర మహిళ శక్తి పాలసీలో భాగంగా గ్రామాలలో మిగిలిపోయిన అందరూ మహిళలను కొత్త సంఘాలుగా తయారు చేయాలని సూచించారు అలాగే బ్యాంకుల ద్వారా తెలియని ద్వారా ఇతర ఆర్థిక సంస్థల ద్వారా ఎక్కువ రుణాలను తీసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేదరికం తగ్గించుకోవాలని సూచించారు మండలంలో ఉన్న వనరులను ఉపయోగించుకొని మంచి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేయడంలో ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామని సలహా ఇచ్చారు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండేందుకు కృషి చేయాలి అన్నారు గ్రామాలలో పారిశుధ్య మెరుగుపడేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోవాలని ప్రతి రైతు పొలంలో ఇంకుడు గుంతలు తొవ్వుకొని మంచి పంటలు పండించుకోవాలన్నారు.

## వాసవి జన్మదిన సందర్భంగా సరుకులు పంపిణీ



**నేలకొండపల్లి, జూలై 8 మహా:** మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు, కోనాయిగూడెం మాజీ ఎంపీటీసీ, వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి జన్మదిన సందర్భంగా వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, యడవల్లి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నాగుబండి శ్రీనివాసరావు, కొత్తా కరుణ, తెల్లాకుల ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మస్తా చెన్నారావు ఆకస్మిక మృతి



**దమ్మపేట ,జూలై 8 మహా :** పంచాయతీ కార్యాలయంలో దాదాపుగా 40 ఏళ్ళుగా గుమ్మస్తాగా విధులు నిర్వహిస్తూ , పందేటి చెన్నారావు మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఎప్పటి లాగానే పంచాయతీ కార్యాలయానికి ఇంటి వద్ద నుండి బయటకు వచ్చారు. కొద్దిగా చాతిలో నొప్పి గా ఉందంటూ బాధపడుతున్న క్రమంలో తన కుమారుడు ద్విచక్ర వాహనంపై వైద్యశాల కు తీసుకు వెళుతున్నారు. పంచాయతీ కార్యాలయం సమీపంలో ఒక్కసారిగా క్రింద పడటంతో వెంటనే ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చెన్నారావు ఏఐటియుసి లో కార్మిక నాయకుడిగా పంచాయతీ వర్కర్ల సమస్యల పై పోరాడారు. ఈ క్రమంలో పంచాయతీ వర్కర్లు విధులకు సెలవు ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు. అంతేగాక వివిధ పార్టీల నాయకులు ,గ్రామ పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి ,యంపిడివో రవీంద్ర రెడ్డి ,యంపివో రామారావు తదితరులు సంతాపం తెలిపారు.

## తండాలలో గిరిపుత్రుల సిత్లా పండుగ సందడి



**టేకులపల్లి - మహా :** గిరిజన బంజారాల సంస్కృతి సంప్రదాయ పండుగ సీత్లా భవాని సందడి టేకులపల్లి మండల వ్యాప్తంగా అన్ని తండాలలో ఈ పండగను ఘనంగా జరుపుకున్నరు కోయగూడెం పంచాయతీ భావోజీతండ గ్రామంలో గిరిజన సంప్రదాయ నృత్యాలతో బోనాలు ఎత్తి సాత్ భవాని (ఏడుగురు దేవతమూర్తుల) దేవతను కొలుస్తూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి మా పశుసంపదను రోగాల బారి నుండి కాపాడు తల్లి అంటూ గిరిపుత్రులు తమ మొక్కులను చెల్లించుకునే అతి పవిత్రమైన గిరిజన పండుగ తర్వాత పశువులను దేవతల ఎదురుగా దాటించి దాటుడు పండుగను ఘనంగా జరుపుకునే సాంస్కృతి సంప్రదాయం తరతరాల నుంచి వచ్చే ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ తమ సంస్కృతిని నిలుపుకొని పవిత్ర పండుగ సీత్లా పండుగ ఈ కార్యక్రమంలో తండావాసులు మహిళలు చిన్న పెద్ద కలిసి జరుపుకున్నారు

## బీఎస్పీ మండల అధ్యక్షులు గా శీలం రామకృష్ణ యాదవ్ ఎన్నిక



**కూసుమంచి, జులై 8, మహా:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కూసుమంచి మండల అధ్యక్షులు గా పాలేరు గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రము లో జరిగిన సమావేశం లో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బహుజన సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి యువకులకు పార్టీ అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.పాలేరు అసెంబ్లీ లో 80 శాతం ఉన్నటువంటి బహుజనులు ఏకమై భవిష్యత్ లో పాలేరు ను కైవసం చేసుకోవాలని కేడర్ కు దిశానిర్దేశం చేశారు ఈ సమావేశం లో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా పండుగ





కారేపల్లి, మహా:గిరిజనులు భక్తిశ్రద్ధలతో ప్రకృతిని , పశువు సంపద రక్షణకు పూజించే సిత్లాపండుగను సామ్య తండాలో ఘనంగా జరుపుకున్నారు. పశువు రక్షణ కోసం వసంతకాలంలో కురిసిన వర్షానికి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుండి జరుపుకునే సిత్లా పండుగ ఉత్సావాలు గోర్ బంజారాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. వర్షాకాల ప్రారంభ కాలంలో పెద్దపుసాల కార్తీ లో గిరిజన తండాల్లో సిత్లా పండగ సందడి సందడిగా జరుపుకుంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని గిరిజన తెగల లోను ఈ పండగ జరుపుకోవడం విశేషం, స్థానికంగా ఈ పండుగను దాటుడు పండగ,సిత్లా భవాని పండుగా అంటారు. గ్రామాలకు దూరంగా అడవులలో నివసించడంతో వాతావరణం లో మార్పు వచ్చినప్పుడల్లా పశువులు రోగాన్న బారిన పడేవి, వర్షాకాలం మొదలు కాగానే తండాలో పశువులు, రోగాల బారిన పడకుండా గ్రామంలోని దేవతల సప్త మాతృకల సిత్లా ఏడుగురు మాతలను ప్రతిష్టించి అంగరంగ వైభవంగా గ్రామాలలోని మహిళలు అందరూ కలిసి అమ్మవార్లకు ఎంతో భక్తి శ్రద్ధలతో నృత్యాలు ఆడుతూ లంబాడి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభం బించే విధంగా లంబాడి వస్త్రధారణలో అ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నాయక్, లక్ష్మణ్, లచ్చు,హర్యా, హరిసింగ్,హతిరం , రమేష్ , రవి, అశోక్, శ్రీరామ్, నాగేష్,గణేష్, నరేష్, రాజ్ కుమార్,అభిలాష్, గ్రామ మహిళలు, యువతీ, యువ కులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండుగ

మధిర, జూలై 8: మధిర మండలం వంగవీడు గ్రామంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో శీతల భవాని పండుగ ను ఘనంగా నిర్వహించారు. తండా పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, నృత్యాలు, సంగీతంతో పండుగ వాతావరణాన్ని మరింత రసప్లావితం చేశారు. ప్రకృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న బంజారాల సాంస్కృతిక చిహ్నంగా శీతల భవాని పండుగ నిలుస్తోంది. సింధు నాగరికత నుంచి నేటి వరకు బంజారాల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైన గౌరవాన్ని పొందుతున్నాయి. అడవి, పశు సంపద, ప్రకృతి వనరులపై ఆధారపడి తండాలుగా జీవనం కొనసాగిస్తూ, తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న బంజారాలు, ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు. శీతల భవాని పండుగను బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసంలో వచ్చే మంగళవారం రోజునే జరుపుతారు. ఇది బంజారాల సాంప్రదాయిక పండుగలలో ముఖ్యమైనదిగా గుర్తింపు పొందింది. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ఏర్పాటు చేసి, పురుషులు నంగారా వాయిద్యాలు వాయిస్తూ, కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలతో ఆడుతూ పాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు



## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి



**మధిర,జూలై8 మహా:** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి,తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నేడు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకట రమణ గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ, నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ ,అల్లాడి గోపాల్ రావు, పులి బండ్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల గుట్టురట్టు



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల ముఠాపై పోలీసులు మెరుపు దాడి చేశారు.. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులతో కలసి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, అనుమానాస్పద ప్రాంతాల్లో సుదీర్ఘ గూఢచర్యం నిర్వహించారు. ఈ క్రమంలో తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో నకిలీ విత్తనాల అమ్మకాలు జరుగుతున్నట్లు స్పష్టమైన సమాచారం రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసు బృందం అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించగా, అక్కడ ఐదుగురు వ్యక్తులు నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అమ్ముతూ పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో నలుగురు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలానికి చెందినవారుగా గుర్తించబడ్డారు. వారిలో మంగరాజు గోపి, బాలగని గోపి, గంధం కోటేశ్వరరావు, జంగా గోపాలరెడ్డి, పోట్రు శ్రీను ఉన్నారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి నకిలీ విత్తనాలను చిన్న గ్రామాలలోకి చొప్పించి రైతుల అజ్ఞతను ఆసరాగా చేసుకుని, నమ్మకాన్ని దోచుకునే ప్రయత్నం చేశారు. వీరి వద్ద నిల్వ చేసిన విత్తనాలను పరిశీలించగా, అవి ప్రామాణిక లేబుళ్లు లేని విత్తనాలుగా నిర్ధారణ అయ్యాయి. విచారణలో ఈ నిందితులు నకిలీ విత్తనాలను సరఫరా చేసిన వారిగా ఎర్రుపాలెం మండలం కాచారం గ్రామానికి చెందిన బ్రహ్మాజీ, నూజివీడు ప్రాంతానికి చెందిన సాంబయ్య పేర్లను వెల్లడించారు. ఈ సమాచారంతో పోలీసులు వెంటనే బ్రహ్మాజీ, సాంబయ్య నివాస ప్రాంతాలను సోదా చేశారు. అక్కడ కూడా పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాలు, వాటిని ప్యాక్ చేయడానికి ఉపయోగించే ఖాళీ కవర్లు, ప్యాకింగ్ మిషన్, తూకం వేసే కటా లాంటి పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మీద 65 కిలోల లూజు విత్తనాలు, 450 గ్రాముల బరువు గల 12 ప్యాకెట్లు కలిపి 70 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 120 ఖాళీ లేబుల్ కవర్లు, ఒక ప్యాకింగ్ మిషన్, తూకం కటా సైతం పోలీసులు సీజ్ చేశారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 1.80 లక్షలుగా అంచనా వేయబడింది. ఈ నకిలీ విత్తనాల ముఠా వ్యవహారం ఇంకా విస్తృతంగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులతో పాటు విచారణలో గుంటూరు ప్రాంతానికి చెందిన శ్రీధర్ అనే మరో వ్యక్తి పేరు వెలుగులోకి వచ్చింది. అతడు ఈ ముఠాకు పెద్దఎత్తున విత్తనాలను సరఫరా చేస్తున్నట్టు సమాచారం. అలాగే ఇతనితో పాటు మరికొంతమంది ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం వారిని కూడా గుర్తించి అరెస్ట్ చేసేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై నకిలీ విత్తనాల సరఫరా, తయారీ, విక్రయాలకు సంబంధించి భారతీయ శిక్షా నియమావళి క్రింద, అలాగే బీజాల నియంత్రణ చట్టం కింద సంబంధిత ఐదుగురు నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసు వ్యవసాయ రంగాన్ని అస్థిరతకు గురిచేస్తున్న ముఠాలపై మేల్కొనే సూచికగా వ్యవహరిస్తోంది. రైతులకు అసలైన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, అనుమానాస్పద లేబుళ్లున్న విత్తనాలను తీసుకోరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ శాఖ ఇప్పటికే వీరిపై కేసును ఫిర్యాదుగా నమోదు చేసింది. నకిలీ విత్తనాల దందాకు ఇది తొలి దెబ్బ మాత్రమేనని, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయని పోలీసు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. త్వరలోనే అంతరాజ్య నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

**మహా భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి నెమ్మదిగా పెరుగుతుంది. సోమవారం ఉదయం 6 గంటలకు 18.30 అడుగులు ఉన్న గోదావరి, మంగళవారం ఉదయం 6 గంటలకు 19.02 అడుగులకు పెరిగింది.మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు 19.08 అడుగులు మేర పెరిగి ప్రవహిస్తుంది. బుధవారం ఉదయానికి 23 అడుగులకు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా గోదావరి 43 అడుగులకు చేరుకుంటే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.



### ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో

## ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి , మహా:** సత్తుపల్లి ఐకేపీ సెంటర్‌లో జరిగిన “ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో” సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సమఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “భూదేవికి మించిన సహనం ఏ శక్తికీ లేదు, మహిళలే అసలైన శక్తి” అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు అందించారని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుని, మార్కెట్ అవసరాల మేరకు యూనిట్లు ఏర్పాటు చేసుకుని స్వయంగా ఎదగాలని సూచించారు. గ్రామదీపికల శ్రమను ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు. మహిళలకు అన్ని రంగాల్లో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

## ఈఓపై దాడిపై మంత్రి సురేఖ సీరియస్



**మహా భద్రాచలం:** భద్రాచలం రామాలయం భూములు రక్షణ కొరకు వెళ్లిన ఆలయ ఈ ఓ రమాదేవి పై పురుషోత్తమపట్నం కు చెందిన ఆక్రమణ దారులు దాడి చేయడాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. దాడి చేసినవారిపై చర్యలు తీసుకుంటామని, పీ డి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆలయ ఈ ఓ, సిబ్బంది పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానం అధికారులు, అర్చకులు నిరసన వ్యక్తం చేశారు. విధులలో ఉన్న అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి, ఆలయ భూములు ప్రభుత్వం రక్షించాలని కోరారు.

## గన్యాతండాలో ఘనంగా సీత్లా పండుగ...



**కూసుమంచి, జులై 8, మహా:** గిరిజనులు భక్తిశ్రద్ధలతో ప్రకృతిని, పశువు సంపద రక్షణకు పూజించే సిత్లాపండుగను కూసుమంచి మండలం, గన్యతండాలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పశువుల సంరక్షణ కోసం వసంతకాలంలో భారీ వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని సీత్లా పండుగ ఉత్సావాలు గోర్ బంజారాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బోనాలు చెల్లించి, మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాకాల ప్రారంభ కాలంలో పెద్దపుసాల కార్తీ లో గిరిజన తండాల్లో సిత్లా పండగ సందడి సందడిగా జరుపుకుంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని గిరిజన తెగల లోను ఈ పండగ జరుపుకోవడం విశేషం, స్థానికంగా ఈ పండుగను దాటుడు పండగ,సిత్లా భవాని పండుగా అంటారు. గ్రామాలకు దూరంగా అడవులలో నివసించడంతో వాతావరణం లో మార్పు వచ్చినప్పుడల్లా పశువులు రోగాన్న బారిన పడేవి, వర్షాకాలం మొదలు కాగానే తండాలో పశువులు, రోగాల బారిన పడకుండా గ్రామంలోని దేవతల సప్త మాతృకల సిత్లా ఏడుగురు మాతలను ప్రతిష్టించి అంగరంగ వైభవంగా గ్రామాలలోని మహిళలు అందరూ కలిసి అమ్మవార్లకు ఎంతో భక్తి శ్రద్ధలతో నృత్యాలు ఆడుతూ లంబాడి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంబించే విధంగా లంబాడి వస్త్రధారణలో అ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు.

## మండలంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**కూసుమంచి, జులై 8, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైసీపీ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చింతలతండా దగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్ అన్న చేయూత ట్రస్ట్ తెలంగాణ చైర్మన్ ఊడుగు సుధాకర్, మల్లిడి సత్యనారాయణ ,వైవీడీ రెడ్డి, బానోతు ఉపేందర్, నర్రా సీతారాములు,బానోతు లక్ష్మణ్, వాల్య, శంకర్ ,మొగిలి సురేష్, పేరేల్లి రవి,ప్రభాకర్, అభిమానులు పాల్గొన్నారు.

## ఈ ఓ ని పరామర్శించిన ఎమ్మెల్యే

**మహా భద్రాచలం:** పురుషోత్తమపట్నంలో గల భూముల వివాదంలో గాయపడి చికిత్స పొందుతున్న రామాలయం ఈ ఓ రమాదేవిని భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పరామర్శించారు. సంఘటనను తీవ్రంగా ఖండించారు. వివరాలు అడిగి తెలుసుకుని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు.



## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం



**కారేపల్లి, మహా :** రైతు చట్టాలతో బీజేపీ ప్రభుత్వం రైతును కార్పొరేట్ సంస్థలను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, కారేపల్లి మండల కార్యదర్శి వజ్జా రామారావు, సీఐటీయూ మండల కన్వీనర్ కే.నరేంద్ర లు విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండలం మాణిక్యారం, కోయగుంపు, ఎర్రబోడు గ్రామాల్లో ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదంకు ప్రచారం నిర్వహించారు. సీఐటీయు, జీపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మాదారంలో ప్రచారం నిర్వహించారు. జీపీ ఈసందర్భంగా కారేపల్లిలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించక పోగా మార్కెట్ ప్రయివేటీకరణ, విద్యుత్ బిల్లు వంటి వి తీసుకవచ్చి రైతును ఆగం చేయాలని చూస్తుందాన్నరు. వీటిపై రైతాంగం డిల్లీ సరిహద్దులో 13 నెలల పోరాటంతో వెనుకకు తగ్గిన వాటిని దొడ్డిదారిన అమలు చేయటానికి ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ఎరువుల కొరత రైతును వేధిస్తుందన్నారు. యూరియా, డీఏపీ లకు లింకులు పెడుతున్నారని, పట్టా బుక్ ఉంటేనే ఎరువులు అమ్మకాలు సాగిస్తున్నారని దీనివల కౌలు, పట్టాలేని రైతులు ఎంతో నష్టపోతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 9న జరుగుతు సమ్మెలో రైతాంగం పాల్గనాలనికోరారు. ఈకార్యక్రమంలో సోసైటి డెరైక్టర్ కొత్తూరు రామారావు, రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, నాయకులు కరపటి సీతారాములు, కేసగాని రాంమూర్తి, పాసిన్ని నాగేశ్వరరావు, కల్తీ రామచంద్రయ్య, రమేష్, ఎజ్జు రత్నం, సీఐటీయు నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, హుస్సెన్, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండుగ

**మధిర, మహా:** మధిర మండలం వంగవీడు గ్రామంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో శీతల భవాని పండుగ ను ఘనంగా నిర్వహించారు. తండా పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, నృత్యాలు, సంగీతంతో పండుగ వాతావరణాన్ని మరింత రసప్లావితం చేశారు. ప్రకృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న బంజారాల సాంస్కృతిక చిహ్నంగా శీతల భవాని పండుగ నిలుస్తోంది. సింధు నాగరికత నుంచి నేటి వరకు బంజారాల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైన గౌరవాన్ని పొందుతున్నాయి. అడవి, పశు సంపద, ప్రకృతి వనరులపై ఆధారపడి తండాలుగా జీవనం కొనసాగిస్తూ, తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న బంజారాలు, ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు. శీతల భవాని పండుగను బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసంలో వచ్చే మంగళవారం రోజునే జరుపుతారు. ఇది బంజారాల సాంప్రదాయిక పండుగలలో ముఖ్యమైనదిగా గుర్తింపు పొందింది. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ఏర్పాటు చేసి, పురుషులు నంగారా వాయిద్యాలు వాయిస్తూ, కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలతో ఆడుతూ పాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లాప్సి పాయసం సమర్పించడం, కోళ్లు, మేకలను బలి ఇవ్వడం, వాటిని పశువులపై నుండి దాటించడం వంటి సంప్రదాయాలు ఈ పండుగ విశిష్టతను ప్రతిబింబిస్తాయి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పంటలు బాగా పండుతాయని బంజారాల నమ్మకం.



# హక్కుల రక్షణకే కమ్యూనిస్టుల పోరాటాలు

## మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్త అవసరం

### సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని సత్యనారాయణ

**కారేపల్లి, మహా:** ప్రజల హక్కుల రక్షణకే కమ్యూనిస్టులు పోరాటాలు నెరుపుతారని, మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు సింగరేణి మండలం మాదారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల 17వ మహాసభ బట్టు సంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీల లాంటి పదవులు లేకపోయినా పేదవాడి తరపున పోరాడేది కమ్యూనిస్టులే అని భావన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే ప్రజల సమస్యల పరిష్కారం, పేదల గొంతుక వినిపించటం సాధ్యమవుతుందన్నారు. సీపీఐ నాల్గవ తెలంగాణ మహాసభ ఆగస్టు 19న మేడ్చెర్లలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా మహాసభ చండీగర్లో జరుగుతుందన్నారు. హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి మతతత్వాన్ని పోషిస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. పార్టీలో ఉంటూ పార్టీని బెదిరించే వారికి సముచిత స్థానం లేదని గుర్తుంచుకోవాలని సూచించారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ మనం చేసిన పనులే జనం గుర్తుపెట్టుకుంటారన్నారు. సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి భాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ పార్టీకి బలమైన కేడర్ ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఎన్నికల సమయంలో పొత్తుల




కనుగుణంగా వైరా నియోజకవర్గంలో 25 వేలకు పైగా ఓట్లు మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీకి వెళ్లాయని గుర్తుంచుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో సిపిఐ పార్టీ పార్టీకి చెందిన వారికి కూడా ఇళ్ల కేటాయింపులు జరగాలని అన్నారు. పార్టీలో అహర్నిశలు కష్టపడిన ప్రతి వ్యక్తికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మి, రావి రామకఅష్ణ, ఉంగరాల సుధాకర్, బట్టు సంగయ్య, చెన్నంశెట్టి భూషయ్య, బానోత్ దళ్ సింగ్, ఏఐటియుసి నాయకులు బి.వీరునాయక్, కొల్లి వీరయ్య, పాపినేని సత్యనారాయణ, రాయల రామారావు, పోతనబోయిన సహదేవ్, పి.రవి పాల్గొన్నారు.

### సీపీఐ మండల కార్యదర్శిగా పాపినేని

**మాదారంలో జరిగిన సిపిఐ మహాసభలో మండల సిపిఐ కార్యదర్శిగా మాధారం గ్రామానికి చెందిన పాపినేని సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా సూర్యతండాకు చెందిన బానోత్ దళ్ సింగ్, సీతారాంపురంకు చెందిన చెన్నంశెట్టి భూషయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**

## పెనుబల్లిలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల సన్నాక సమావేశం

**పెనుబల్లి, మహా:** పెనుబల్లి మండలంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సన్నాక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు వర్గ విభేదాలు మరిచి ఏకతాటిపై పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో బలమైన అభ్యర్థులను ఎన్నుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే రూ.800 కోట్లు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు




కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఓటరు గెలుపుకై కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని గుర్తిస్తూ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పీసీసీ నేత నూతి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, యూత్ నేతలు విశ్వనాథ్, అంజని పాల్గొన్నారు.

# ఖమ్మం మెడికల్ కాలేజ్, జీజీహెచ్‌లో కీలక మార్పులు




**ఖమ్మం, మహా:** ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మరియు జనరల్ ఆసుపత్రిలో కీలక పరిపాలనా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పదవుల్లో ఉన్న ప్రస్తుత అధికారులను బదిలీ చేసి, కొత్త అధికారులను నియమిస్తూ ఈ ఆదేశాలు విడుదలయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, ఖమ్మం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టి. శంకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన మునుపటి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, మైక్రోబయాలజీ విభాగ అధిపతిగా తమ గత పదవికి తిరిగి వెళ్లనున్నారు. ఇదే విధంగా, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎం. నరేందర్ ను నియమించారు. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న డాక్టర్ కిరణ్ కుమార్ ఆర్థోపెడిక్ విభాగానికి హెచ్‌ఓడీగా కొనసాగనున్నారు. ఈ బదిలీలు అకస్మాత్తుగా చోటు చేసుకోవడం, అధికారులు తమ విభాగాల తలంపులకే పరిమితమవుతున్నదన్న వ్యాఖ్యానాలు వైద్య వర్గాల్లో వినిపిస్తున్నాయి. వైద్య కళాశాల మరియు ఆసుపత్రి పరిపాలన పటిష్ఠంగా ఉండేందుకు, సేవల నాణ్యత మెరుగుపడేందుకు ఈ మార్పులు దోహదపడతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో, కొత్తగా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ టి. శంకర్, డాక్టర్ ఎం. నరేందర్ ఇద్దరూ విస్తృత అనుభవం కలిగిన సీనియర్ వైద్యాధికారులు కావడం గమనార్హం. విద్యార్థులకు మెరుగైన బోధన, రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించడంలో వారు తమ విశేష పాత్రను చాటతారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

## వామ్మో చేనుకు పోవాలంటే భయమేస్తుంది



**నెలకొండపల్లి, జూలై 8 మహా :** మండల పరిధిలోని మంగాపురం గ్రామం వాసులో చేనుకు పోవాలంటే భయపడుతున్నారు. కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా మున్సిపాలిటీల్లో కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాల పై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. జిల్లాలో దాదాపుగా ప్రతి గ్రామంలో సుమారు 50నుంచి 100వరకు కుక్కలు ఉన్నట్లు సమాచారం. కుక్కల స్వైర స్వైర వ్యూహారముతో చేనుకు వెళ్లాలంటే రైతుల భయపడుతున్నారు. గుంపులు,వెళ్లేవారి పై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.. శునకాల బెడద నివారణకు తొందరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గండగలపాడు రైతుల సమస్యలపై అధికారులు స్పందన



**వైరా, మహా:** వైరా మండలంలోని గండగలపాడు గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల పంట కాలువలు ధ్వంసం కావడం, పొలాల్లోకి వెళ్లే మార్గాలు తొలగిపోవడం వంటి సమస్యలపై రైతులు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం రైతులు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు ఫిర్యాదు చేశారు. ఈ అంశాన్ని పరిశీలించేందుకు రెవెన్యూతోలుత డివిజన్ అధికారి జి. నరసింహారావును పంపారు. మంగళవారం ఆయన వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐతో కలిసి గ్రామాన్ని సందర్శించి పంట కాలువలు ధ్వంసమైన స్థలాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిశీలించారు. తన నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతులు మల్లెంపాటి రామారావు, చిత్తారు మురళి, పుచ్చకాయల రామయ్య, కామినేని రవి, గుమ్మా నరసింహారావు, అమరనేని కృష్ణ, కిన్నెర మోతి తదితరులు సమస్యలను అధికారులకు వివరించారు.

# ఎరువుల కొరతతో అన్నదాతల అరిగోస

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో యూరియా కొరతతో అన్న దాతలు అరిగోస పడుతున్నారని వారిని సీఎం రేవంత్ రెడ్డి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మండిపడ్డారు. రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్‌లో రైతుభరోసా లేదు, రుణమాఫీ కాలేదు, చివరకు కనీసం ఒక్క బస్తా యూరియా ఇవ్వలేని దుస్థితి ప్రభుత్వం నెలకొన్నది. కష్టాల్లో ఉన్న రైతులకు రూ.266.50కు దక్కాల్సిన యూరియా బస్తా ధర రూ.350కు పెరిగిందని ఆరోపించారు. ఎరువుల కొరతను ఆసరాగా చేసుకొని కొందరు దళారులు బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టిసారించి రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.

# శెట్టి అన్నపూర్ణ కుబిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

**చింతకాని మహా :** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని మీజ తాత మధుసూదన్, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు బి ఆర్ ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు నాయకులు పెంట్యాల పుల్లయ్య నాయకులు కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ పిన్నెల్లి శ్రీను తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ మంచి గా మాట్లాడే అన్నపూర్ణ మృతి పట్ల గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి గురై శోకసముద్రం లో మునిగి పోయారు. ఆమె మృతిని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు, నిన్న మొన్నటి వరకు అందరితో కలిసి ఉన్న ఆమె ఒక్కసారి విగత జీవి కావటం తో బంధువులు , స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ సొంత గ్రామమైన రామకృష్ణాపురం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించి కన్నీటి వీడ్కోలు తెలియజేశారు



## మధిరలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**మధిర, మహా:** దివంగత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఈరోజు మధిరలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఘనమైన నివాళులు సమర్పించడం జరిగింది.అనంతరం అభిమానులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి అభిమానులు టీవీ రెడ్డి తల్లపురెడ్డి నాగిరెడ్డి గంగవరపు వీరారెడ్డి జగ్గవరపు వెంకటేశ్వర రెడ్డి బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఎల్వీ రెడ్డి,బలారి ఉమామహేశ్వర రెడ్డి,కటికల సీతారామిరెడ్డి,గొర్రె ముచ్చు బాలస్వామి, తల్లపురెడ్డి సరస్వతి, లక్కిరెడ్డి వెంకట నరసమ్మ, ముక్కెర రాజశేఖర్ రెడ్డి,గుజ్జుల మస్తాన్ రెడ్డి, ఉప్పల సాంబిరెడ్డి, వేమిరెడ్డి రామకోట రెడ్డి,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, తదితర అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**తల్లాడ జూలై 08, ( మహా):** తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం మరియు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు. సోమవారం ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సమాజానికి వివిధ సందర్భాలలో,పలు రకాలలో సేవలందించిన ఉమ్మడి రాష్ట్రాలలో మన అణగారిని ఆత్మబంధువులను ఎమ్మార్పీస్ ఆవిర్భావం సందర్భంగా సన్మానించుకోవాలన్న అన్న సూచన మేరకు గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘంగా వైద్య రంగంలో ఆర్ఎంపీగా విశేష సేవలు అందించి,దండోరా ఉద్యమానికి చేదోడు వాదోడుగా నిలిచినటువంటి జాతి ఆత్మీయుడు,గ్రామ ప్రజలకు సుపరిచితుడు, సౌమ్యుడు డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరావును గ్రామ పెద్దలు,ఎమ్మార్పీఎస్ నాయకులు,మహిళలు, యువతీ యువకులు పూలమాలలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ యువకులు ఏపూరి రామారావు,మేడి నరేష్,తేళ్లూరి నిఖిల్, గణేష్,గొల్లమందల సతీష్, జీవన్,అఖి,మహేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.